సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

చంపాపేట, జూలై 27: పేదల ఆరోగ్య రక్షణకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. లింగోజిగూడ డివిజన్ పరిధి మణిపురి కాలనీకి చెందిన విమలకు మంజూరైన రూ.75,000 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్‌రెడ్డి, కరణ్‌కుమార్, ఉమేశ్ సింగ్, చందు, నాని యదవ్, తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ గట్కా చాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభం

బడంగ్‌పేట, జూలై 27: గుర్రంగూడ సంజీవని పార్కులో స్టేట్ గట్కా చాంపియన్‌షిప్ పోటీలను బీజేపీ మహేశ్వరం నియోజక వర్గం అధ్యక్షుడు అందెల శ్రీరాములు శనివారం ప్రారంభించారు. అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేల్ ఇండియాలో భాగంగా ఈ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ నాయకులు చెర్కుపల్లి వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ దండిగ శంకర్, మధుసూదన్ రెడ్డి, మారుతి రెడ్డి, శివ ఉన్నారు.

ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి రెగ్యూలర్ ఉద్యోగులు గుర్తిం చాలని, పారిశుధ్య కార్మికుల జీతాలు పెంచాలని కోరుతూ ఏఐటీ యూసీ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ మూడు సర్కిళ్ల కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వనంపల్లి జయపాల్‌రెడ్డి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి మద్దిలేటి, మండల అధ్యక్షుడు రాములు, ప్రతి నిధులు ధనుంజయ, హంసమ్మ, ప్రమీల, ఆండాలు, చంద్రమ్మ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. – ఎల్బీనగర్, జూలై 27

చంపాపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థులు జి.రవీందర్, సురేందర్, విజయ్, కిరణ్, భార్గవి తమ సొంత ఖర్చుతో ప్రధానోపాధ్యాయుడు మంచిరెడ్డి అనంతరెడ్డి, ఉపాధ్యాయుల సమక్షంలో 100మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. – చంపాపేట, జూలై 27

విద్యా రంగానికి బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం

హయత్‌నగర్, జూలై 27: తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ కేటా యింపులో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని ఎస్ఎఫ్ఐ హయత్‌నగర్ డివిజన్ కార్యదర్శి వంశీ మండిపడ్డారు. శనివారం హయత్‌నగర్‌లోని విజయవాడ జాతీయ రహదారిపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర బడ్జెట్ పత్రాలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ.. విద్యారంగానికి బడ్జె ట్‌లో 7.3శాతం కేటాయింపు చేయడం తీవ్ర అన్యాయమన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాయికుమార్, నవీన్, ఉదయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సొంత ఖర్చుతో రోడ్డేపిస్తా..

కందుకూరు, జూలై 27: నేదునూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠ శాలతో పాటు మోడల్ స్కూల్ వరకు మెరుగైన రోడ్డు వసతిని కల్పి స్తానని మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. తన సొంత నిధులతో రోడ్డు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా ఇంటర్ నేషనల్ సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయడానికి స్థల పరిశీలన చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగా రెడ్డి, గంగుల ప్రభాకర్‌రెడ్డి, మండల కో-ఆర్డినేటర్ ఎంఈ అఫ్జల్ బేగ్, డైరెక్టర్ సాది పాండురంగారెడ్డి, మాజీ సర్పంచ్ యాదిరెడ్డి, రూప్‌చందర్, మాదవరెడ్డి, బాబు, రాములుగౌడ్, రాకేశ్‌గౌడ్, దర్శన్, సురేందర్, ప్రవీణ్‌రెడ్డి, రవి, శంకర్, భాస్కర్ పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులు ప్రారంభించిన మేయర్

శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీలో డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్న మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

బడంగ్‌పేట, జూలై 27: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరి ధిలోని 8వ డివిజన్ పరిధిలోని శ్రీ రాఘవేంద్ర కాలనీలో డ్రైనేజీ పనులకు మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు రమేశ్ చారి కాలనీల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని మేయర్‌కు వివ రించారు. ఈ కార్యక్రమంలో డీఈ జ్యోతి, స్థానిక కార్పొరేటర్ ఇంద్రసేనా, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

కొత్తపేట బిల్డింగ్ మెటీరియల్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్రి వెంకన్నకు రుమ ఆధ్వర్యంలో ఆటోనగర్‌లోని ఇసుక అడ్డా వద్ద ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి జన్మది నంను పురస్కరించుకుని మొక్కలను నాటుతున్న మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, జక్కిడి రఘువీర్‌రెడ్డి తదితరులు

ఎల్బీనగర్/హయత్‌నగర్/మన్సూరాబాద్/చంపాపేట, జూలై 27: ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఎల్బీనగర్ నియోజ కవర్గం వ్యాప్తంగా ఘనంగా జరుపుకొన్నారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అనారోగ్య పరిస్థితుల నేపథ్యంలో జన్మదిన వేడుకల్లో పాల్గొనలేదు. అయినప్పటికీ బీఆ ర్ఎస్ పార్టీ శ్రేణులు డివిజన్ల స్థాయిలో కేక్‌లు కట్ చేశారు. పాఠశాల్లో పుస్తకాలు పంపిణీ చేశారు, ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొక్కలు నాటారు.

కొత్తపేట బిల్డింగ్ మెటీరియల్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్రి వెంకన్నకురుమ ఆధ్వర్యంలో ఆటోనగర్‌లోని ఇసుక అడ్డా వద్ద కేక్ కట్ చేస్తున్న మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, జక్కిడి రఘువీర్‌రెడ్డి తదితరులు

చైతన్యపురిలో కేక్‌కట్ చేస్తున్న మాజీ కార్పొరేటర్ విఠ ల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు తోట మహేశ్‌యాదవ్, సీనియర్ నాయకుడు సోంటి చంద్ర శేఖర్‌రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర నాయకుడు శివప్రకాశ్, తోట శ్రీనివాస్ యాదవ్, వీరన్న యాదవ్, కడియం మోహన్‌రాజ్, రమణారెడ్డి, జలేందర్, తదితరులు



వివేకానందనగర్‌లోని కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న సీనియర్ నాయ కుడు బిచినేపల్లి వెంకటేశ్వర్‌రావు, మాజీ కార్పొరేటర్ ప్రవీణ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు జక్కల శ్రీశైలం యాదవ్, మాజీ కౌన్సిలర్ రమేశ్ ముదిరాజ్, పడిదం కృష్ణారెడ్డి, రాజేందర్, రవీందర్‌రెడ్డి, తదితరులు

హస్తినాపురంలో కేక్ తినిపిస్తున్న హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్, డివిజన్ మాజీ అధ్య క్షుడు గుడాల మల్లేశ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి యానాల కృష్ణారెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షుడు గుజ్జ జగన్మోహన్‌రెడ్డి, యాదమ్మ చారి, తదితరులు

బండ్లగూడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అనంతుల రాజిరెడ్డి, తూర్పాటి చిరంజీవి, చెరుకు ప్రశాంత్‌గౌడ్, చెరుకు జంగయ్యగౌడ్, సతీశ్, కాటెపాక రవి, రామకృష్ణారెడ్డి తదితరులు

కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త బీఆర్ఎస్ సీనియర్ నేత గోగిరెడ్డి అంజిరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ధర్మకర్తలు బబ్బూరి ఆనంద్‌కుమార్ గౌడ్, మధుసా గర్, గూడూరు మధుసూదన్‌రెడ్డి, బీసుకుంట్ల సతీశ్ గౌడ్, చేగోని సురేశ్‌గౌడ్, తదితరులు

సంపూర్ణ ఆరోగ్యానికి యోగా అవసరం

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న విశ్రాంత న్యాయమూర్తి చంద్ర కుమార్

ఆర్కేపురం, జూలై 27: గురు నిలయం ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుంచి యోగా సాధన శిబిరం ప్రారంభిస్తున్నట్లు ప్రముఖ యోగా గురువు స్వధర్మ యోగి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సాధన శిబిరానికి సంబంధించిన బ్రోచర్‌ను విశ్రాంత న్యాయమూర్తి బి.జస్టిస్ చంద్ర కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వధర్మయోగి మాట్లాడుతూ.. యోగా సాధన శిబిరం ప్రతి రోజు ఉదయం 5 నుంచి 6గంటల వరకు హుడా కాంప్లెక్స్ సరూర్‌నగర్ డివి జన్‌లోని లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో వ్యాయామాలు ప్రాణాయామాలు ఆసనాలు ధ్యానం సూర్య నమ స్కారాలు నేర్పించి సాధన చేపిస్తామని చెప్పారు. ఈ శిక్షణ తరగతుల్లో 14 నుంచి 70 సంవత్సరాల వయసు కలిగిన ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మానసిక ప్రశాంతతకు సంపూర్ణ ఆరోగ్యానికి యోగా సాధన ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సాధన శిబిరంలో పాల్గొనద లచిన వారు 96032 56572లో సంప్రదించాలని కోరారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

కందుకూరులో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

కందుకూరు, జూలై 27: స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తెలిపారు. శనివారం టంకరి రాంరెడ్డి ఫంక్షన్ హాల్‌లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేం దుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా కష్టపడాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు కృష్ణానాయక్, కో-ఆర్డినే టర్ ఎండీ అఫ్జల్ బేగ్, సొడపు వెంకటేశ్‌గౌడ్, అందుగుల సత్యనారాయణ, వట్నాల ఈశ్వర్ గౌడ్, డైరెక్టర్లు వెంకట్‌రాంరెడ్డి, పాండురంగారెడ్డి, సరికొండ మల్లేశ్, పాండు, జగన్, ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, బొక్క భూపాల్‌రెడ్డి, రాణాప్రతాప్‌రెడ్డి, తల్లోజు వినోద్‌చారి, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల ఉత్సవాలు

శ్రీసాయినగర్‌కాలనీలోని శ్రీదుర్గాదేవి దేవాలయ కమిటీ చైర్మన్ పోచబోయిన గణేశ్ యాదవ్ ఆధ్వర్యంలో ఫలహార బండి ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

మన్సూరాబాద్ గౌడ సహకార సంఘం అధ్యక్షుడు, కంఠమహేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పాతూరి శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్నగౌడ్

మన్సూరాబాద్, జూలై 27: మన్సూరాబాద్‌లో ఆది వారం నిర్వహించనున్న బోనాల ఉత్సవాల్లో భాగంగా శ్రీసాయినగర్‌కాలనీలోని శ్రీదుర్గాదేవి దేవాలయ కమిటీ చైర్మన్ పోచబోయిన గణేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో సీఆర్ ఎన్‌క్లేవ్‌లోని పోచమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలను సమ ర్పించారు. శ్రీదుర్గాదేవి దేవాలయం నుంచి బోనాలతో పోతరాజుల విన్యాసాల మధ్య ఫలహార బండి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ దేవాలయ కమిటీ చైర్మన్, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, వైస్ చైర్మన్ నాంపల్లి శంకరయ్య, ప్రధానకార్యదర్శి కొప్పుల ఉపేందర్‌రెడ్డి, యాదగిరి, హన్మంతరావు, రవి, మురళి, రమణమూర్తి, రమేశ్, అజయ్, కృష్ణమూర్తి, అశోక్, సత్తి రెడ్డి, అర్చకులు బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొ న్నారు.

కంఠమహేశ్వరస్వామి బోనాల ఉత్సవాలు..

మన్సూరాబాద్ కంఠమహేశ్వరస్వామి బోనాల ఉత్స వాలను శనివారం ఘనంగా నిర్వహించారు. మన్సూరా బాద్ గౌడ కులస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి బోనాలను సమర్పించారు. మన్సూరాబాద్ గౌడ సహ కార సంఘం అధ్యక్షుడు, కంఠమహేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పాతూరి శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఉత్సవాలకు కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్‌రెడ్డి, ముద్దగౌని లక్ష్మీ ప్రసన్నగౌడ్ తదితరులు హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంఘం ఏకగ్రీవం

కందుకూరు, జూలై 27: మత్స్యకారుల సంఘం సభ్యులు మండల కేంద్రంలో సమావేశమై.. నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పులగాజుల లింగం ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల ఉదయ్ ముదిరాజ్, కార్యదర్శులుగా తాళ్ల నర్సింహ ముదిరాజ్, నీలం శ్రీనివాస్ ముదిరాజ్, కోశాధికారిగా అంబటి కృష్ణ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా పోలెమోని లక్ష్మణ్ ముదిరాజ్, పోలెమోని రమేశ్ ముదిరాజ్, ఢిల్లీ బాలకృష్ణ ముదిరాజ్, ఎక్కల ప్రభాకర్ ముది రాజ్, తేరేటి శ్రావణ్ కుమార్ ముదిరాజ్, జాల పాండు ముదిరాజ్, సలహాదారులుగా కాకి రాములు ముదిరాజ్, ఎడ్ల బాబురావు ముది రాజ్, సన్నీళ్ల వెంకటేశ్ ముదిరాజ్, కందాటి సత్తయ్య ముదిరాజ్, రొట్టెల కృష్ణయ్య ముదిరాజ్, మెరుగు యాదయ్య ముదిరాజ్, మామిళ్ల రాజు ముదిరాజ్, ఎడ్ల రవీందర్ ముదిరాజ్‌ను ఎన్నుకున్నారు.

అంధ బాలికల రక్షణకు చర్యలు తీసుకోవాలి

సైదాబాద్, జూలై 27: మలక్‌పేట అంధ బాలికల వసతి గృహంలో బాలికల రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం, వికలాంగుల సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని సైదాబాద్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సైదాబాద్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి బాలికల వసతి గృహాన్ని సందర్శించి బాలికలు ఎదుర్కొంటున్న సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. హాస్టల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సైదాబాద్ డివిజన్ అధ్యక్షుడు పగిళ్ల శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ ఠాకూర్, నందు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి మృతి

మలక్‌పేట, జూలై 27: వ్యక్తి మృతి చెందిన ఘటన మలక్ పేట పోలీస్ స్టేషన్ పరి ధిలో జరిగింది. ఎస్ఐ సీహెచ్.సురేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్‌కు చెందిన వి.గోపాల్ ఆజపురా లోని ఓ హోటల్‌లో పని చేస్తున్నాడు. కాగా శుక్రవారం మధ్యాహ్నం గోపాల్ ఉన్నట్టుండి కుప్పకూ లిపోవడంతో హోటల్ యజమాని వచ్చి చూడగా అప్పటికే మృతి చెందాడు. విషయం తెలుసు కున్న పోలీసులు మృతదేహాన్ని ఉస్మా నియా మార్చురీకి తర లించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మన్సూరాబాద్‌లోని కేబీఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహిస్తున్న ఫొటో ట్రేడ్ ఎక్స్‌పోలో పాల్గొన్న రాజ్యసభసభ్యుడు ఆర్.కృష్ణయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

తెలంగాణ ఫొటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తాం

మన్సూరాబాద్, జూలై 27: ఎల్బీనగర్, మన్సూరాబాద్‌లోని కేబీఆర్ కన్వెన్షన్ హాల్లో తెలంగాణ ఫొటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం, ఫొటో టెక్ సంయుక్త ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో కార్యక్ర మానికి శనివారం రాజ్యసభసభ్యుడు ఆర్.కృష్ణయ్య, భువనగిరి ఎంపీ చామల కిర ణ్‌కుమార్‌రెడ్డి హాజరై ఎగ్జిబిషన్‌ను తిలకిం చారు. ఫొటో ట్రేడ్ ఎక్స్‌పోను పురస్కరించు కొని స్టాళ్లలో ఏర్పాటు చేసిన వివిధ రకాల కెమెరాలు, వీడియో కెమెరాలు, ఆల్బమ్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. తెలంగాణ ఫొటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని తెలి పారు. ఫొటో ట్రేడ్ ఎక్స్‌పోలో ప్రదర్శిస్తున్న అత్యాధునిక ఫొటో కెమెరాలు, వీడియో కెమె రాలు మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే ధరలతో విక్రయిస్తుండటం ఎంతో అభి నందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, తెలం గాణ ఫొటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్‌కే హుస్సేన్, వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, ఫొటో టెక్ అధినేత జి.అభిమన్యురెడ్డి, కోశాధికారి ఎం.శైలేందర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జయమాధురి, కార్యదర్శి తులసి, కోశాధికారి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసం పనిచేసే.. ప్రజా ప్రభుత్వం ఇది

దిల్‌సుఖ్‌నగర్ మెట్రో స్టేషన్ వద్ద లలితానగర్ వైపు మెట్రో బారికేడ్లు తొలగించి నూతనంగా ఏర్పాటు చేసిన రోడ్డును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన తెలంగాణ రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, సీనియర్ నాయకుడు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, ట్రేడర్స్ ప్రతినిధులు

ఎల్బీనగర్, జూలై 27: ప్రజల కోసం పనిచేసే ప్రజాప్రభుత్వం ఇది అని తెలంగాణ రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి తెలిపారు. ఎన్నో నెలలుగా పెండింగ్‌లో ఉన్న దిల్‌సుఖ్‌నగర్ మెట్రో స్టేషన్ బారికేడ్లు తొలగించి లలితానగర్ కాలనీ మార్గంలో నిర్మించిన నూతన రోడ్డును శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి, మెట్రో ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి, సీపీ సుధీర్‌బాబు సహకారంతో దిల్‌సుఖ్‌నగర్ ట్రేడర్స్ సమస్యను తొల గించడం జరిగిందన్నారు. రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుం దన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు వారి సమస్యలను పరిష్కారం చేయడమే తమ లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా దిల్‌సుఖ్‌నగర్ ట్రేడర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. మెట్రో నుంచి తమకు మల్‌రెడ్డి రాంరెడ్డి ద్వారా రోడ్డు మార్గం ఏర్పడి నందుకు దీనికి మల్‌రెడ్డి రాంరెడ్డి మార్గ్ అని పేరు పెట్టామని అన్నారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, గడ్డిఅన్నారం ట్రేడర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, విజయ్, మార్గం రమేశ్, బి.శ్రీనివాస్ యాదవ్, ఎర్రవెల్లి మంజులారెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, పన్యాల జైపాల్‌రెడ్డి, జేబీ గౌడ్, బద్రీ నాథ్, తోకటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

లాడ్స్ స్కూల్‌లో బోనాల ఉత్సవాలు

బడంగ్‌పేట, జూలై 27: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లాడ్స్ స్కూల్‌లో శనివారం బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అమ్మవారి వేషధారణతో.. విద్యార్థులు పోతరాజు వేషధారణతో నృత్యాలు చేశారు. బోనాలు ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమానికి లాడ్స్ విద్యా సంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

బోనాలకు ఏర్పాట్లు పూర్తి

బోనాల ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకుంటున్న దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు

ఆర్కేపురం, జూలై 27: నేడు ఖిల్లా మైసమ్మ దేవాల యంలో బోనాల పండు గను ఘనంగా నిర్వహించేం దుకు భారీ ఏర్పాట్లు చేసి నట్లు దేవాదాయ శాఖ కమి షనర్ హనుమంతరావు తెలిపారు. బోనాల ఉత్స వాల సందర్భంగా శని వారం ఎన్టీఆర్‌నగర్‌లోని ఖిల్లా మైసమ్మ దేవాల యాన్ని సందర్శించారు. ఆలయంలో బోనాల ఏర్పా ట్లను ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలయ అధికారులు హనుమంతరా వును శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జల్లా సహాయ కమిషనర్ శేఖర్, అధికారులు ఉమారాణి, భాగ్యలక్ష్మి, మురళీకృష్ణ, గోడిసె శ్రీకాంత్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

సైదాబాద్, జూలై 27 : ఆషాఢమాస బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని ఐఎస్ సదన్ డివి జన్ పరిధిలోని విష్ణునగర్ నల్లపోచమ్మ ఆలయంలో అమ్మవారికి వెండి తోరణ ఆభరణాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అమ్మవారికి కిరీటం, తోరణ ఆభరణాలను అలంకరించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. నల్లపోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్, ధర్మకర్త కడారి భిక్షపతియాదవ్, కృష్ణాయాదవ్, ఓం ప్రకాశ్, కె.రోహిత్‌యాదవ్, ఎం.బస్వరాజ్, కె.హరిశ్వర్, గడ్డం నితిన్‌యాదవ్, సాయి గణేశ్, శివకుమార్, ఆనంద్, శ్రీచరణ్, వాజే శ్రవ తదితరులు పాల్గొన్నారు.

బోనాలకు ఏర్పాట్లు పూర్తి చేయండి

హయత్‌నగర్, జూలై 27: డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఆదివారం జరుగనున్న బోనాల పండుగకు ఆయా ఆలయాల వద్ద ఏర్పాట్లు పూర్తి చేయాలని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవ న్‌రెడ్డి ఆదేశించారు. శనివారం హయత్‌నగర్ డివిజ న్‌లోని అరుణోదయ కాలనీతోపాటు పలు కాలనీల్లో స్థానికులతో కలిసి పర్యటించారు. ఆయన వెంట శానిటేషన్ సూపర్‌వైజర్ వెంకట్‌రెడ్డి, అరుణోదయ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు జగన్ మోహన్ రెడ్డి, గుమ్మి మధుసూదన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, తదిత రులు ఉన్నారు.

మాస్టర్ మైండ్ స్కూల్‌లో..

బడంగ్‌పేట, జూలై 27: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మాస్టర్ మైండ్ ప్రిన్సిపల్ యాదగిరి ఆధ్వర్యంలో విద్యార్థులచే బోనాల ఉత్స వాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బోనాలు ఎత్తుకొని శివ